**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10.12.2018.**

# <u>రెండు సెల్‌ఫోన్‌లు దొంగిలించిన కేసులో నిందితునకు జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.4/2017 సెక్షన్ 379** ఐ.పి.సి కేసులో నిందితుడైన విజయవాడ, దుర్గా అగ్రహారంకు చెందిన రాయపాటి ధనరాజు(19)పై ది.10.12.2018న 3వ అదనపు ఛీప్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, కృష్ణలంకకు చెందిన గంటా మనోజ్ ప్రకాష్ అను అతను నక్కలరోడ్డులోని విజయా లేబరేటరీలోని స్టేయింగ్ రూమ్‌లో ది.04.01.2017న అర్థరాత్రి 12.30 గంటల సమయంలో తనకు ఉన్నటువంటి రెండు సెల్‌ఫోన్‌లను తన బ్యాగ్‌లో పెట్టి టీ త్రాగటానికి బయటకు వెళ్ళి తిరిగి వచ్చి చూడగా తన బ్యాగ్‌లో పెట్టిన రెండు సెల్‌ఫోన్‌లను పై నిందితుడు దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన దొంగతనంపై గంటా మనోజ్ ప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ పి.ఎస్.ఆర్ మూర్తి గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, దుర్గా అగ్రహారంకు చెందిన రాయపాటి ధనరాజు(19)ను, ది.10.01.2017న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, దుర్గా అగ్రహారంకు చెందిన రాయపాటి ధనరాజు(19) న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 3వ అదనపు ఛీప్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.వెంకటేశ్వర్లు గారు ది.10.12.18న నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---